Regd. No. H. NL. 18.

12 పేజీలు 75 పైసలు

20-1-1984 శుక్రవారం

హై ఫ్యాషన్
సూటింగ్స్, షర్టింగ్స్
మారేజ్ స్పెషల్ డిజైన్స్
VIMAL
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1.

# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 55 | సంపాదకుడు నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 3

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పాతపోస్టాఫీసురోడ్ - శిలామహల్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off 3732—3717
మావద్ద బార్‌స్టీల్స్, ఆంగ్లేరులు, రౌండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా సరసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.



నెల్లూరుజిల్లా పల్లెసీమల్లో నేడు నేత్రపర్వం చేస్తున్న సర్వసాధారణ దృశ్యం

### ప్రతిపక్షాలన్నిటికీ నేను మీ పక్షమేనంటున్నాడు

## ఆఖరుకు ఏమిచేస్తాడో స్వామి!

మా హైదరాబాదు విలేఖరి

ఒక ఏడాది రాష్ట్ర పరిపాలనలో జయాలకంటే అపజయాలే ఎక్కువ చవిచూసినప్పటికీ రోలుపాల్లను పరిరక్షించుకోక రోగా ముఖ్యమంత్రి పదవిపొంది ప్రధాని పదవికి ఎగబాకాలనే ఆరాటంమాత్రం జటిలం శ్రీ ఎన్. టి ఆర్. లో పెరిగింది. ఏడాది పరిపాలనలో వచ్చిన విమర్శలనుంచి ప్రజలదృష్టిని మళ్లించడానికి ప్రయత్నించడంతో లక్షలాది రూపాయలను మంచినీళ్లలా ఖర్చుచేసి తొలి వార్షికోత్సవం పండగను ముఖ్యమంత్రి జరిపారు. నిన్న మా నెల్లింగులను తిలకింపజేసేలా లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన వేదికపై జిల్లాలనుంచి తీసుకొనివచ్చిన తెలుగుదేశంకార్యకర్తల జయజయధ్వానంతో తన పరిపాలన అమోఘంగావుందని ముద్ర వేయించుకోవడానికి ముఖ్యమంత్రి ప్రయత్నించారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రిపై హత్యా ప్రయత్నం ఘటన జరిగింది. విచారణలో ఏదీ తేలకముందే ప్రజలదృష్టిని మళ్లించి ముఖ్యమంత్రిపై సానుభూతిని పెంచుకోడానికి ఈ ఘటనను ఉపయోగించుకోవాలని తెలుగుదేశం నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. హత్యా ప్రయత్నంలో చేతికి గాయమైనందువల్ల డాక్టర్ల సలహాపై ముఖ్యమంత్రి తన పర్యటనలను వాయిదా వేసుకున్నారు. ఫలితంగా ఢిల్లీలో రాష్ట్రప్రణాళికా పెట్టుబడిపై జరపవలసిన చర్చలను ఆయన వాయిదావేసుకున్నారు. అయితే ఆ మరునాడే ఆయన వ్యక్తిగతచేకూరిందనేపేరుతో కలకత్తాలో జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరై కేంద్రాన్ని దుమ్మెత్తిపోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర అవసరాలకంటే జాతీయస్థాయిలో తన పలుకుబడిని పెంచుకోనేందుకే ముఖ్యమంత్రి ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నారని చెప్పడానికే ఇదంతా పేర్కొనవలసివచ్చింది.

కలకత్తా సమావేశంలో ప్రజాకార్యక్రమాలలో భావోద్రేకంతో పలికించే డైలాగులనే ముఖ్యమంత్రి తిరిగి పలికిం

—కొరవ 12 పేజీలో



### స్టీఫెన్ మృతి

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి, కేంద్ర మాజీమంత్రి శ్రీ సి. ఎం. స్టీఫెన్ (65) కేరళలో కాంగ్రెస్ ప్రచార పర్యటన కార్య

—కొరవ 12 వ పేజీలో




What is it?

SEE NEXT WEEK



# శ్రీ దుర్గా రియల్ ఎస్టేట్

పొగతోట :-: నెల్లూరు - 524 001

ఫోన్సు : 4960 - 4244

## గృహకల్ప పథకము

### సులభ వాయిదాలపై దుర్గాపురములో 253 ఇండ్ల ప్లాట్లు కలవు

ఈ ప్లాట్లు నెల్లూరుటవున్ చక్రవర్తులనగరుకు దక్షిణపువైపున కలవు. ఈ ప్లాట్లకు తూర్పున 80 అ. రోడ్డుకలదు. ప్లాట్లలోని రోడ్లు 30 అ కలవు.

శ్రీ దుర్గాపురములోని ప్లాట్లకుగల సౌకర్యములు

1. ఈ ప్లాట్లవద్దకు వెళ్లుటకు 3 టౌను బస్సుల సౌకర్యం కలదు 2. క్రొత్త నేషనల్ హైవేస్ గ్రాండ్ ట్రంకురోడ్డు ఈ ప్లాటులకు దక్షిణవైపున పోవుచున్నది. 3. దగ్గరలో విద్యాసౌకర్యంకోసం ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూలుకూడా నిర్మించబోతున్నారు. 4 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకలదు. 5. మంచినీటి వసతి కలదు.- 6. ఇంటి పునాదులు అతి తక్కువఖర్చుతో నిర్మించవచ్చును. 7. ఈ ప్లాట్లకు ప్రశాంత వాతావరణము కలదు. 8. ప్రతి ప్లాటు ( 60' x 40' ) 33 1/3 అంకణముల విస్తీర్ణము కలదు. 9. పార్కు, దేవాలయం, పాఠశాలలకు చక్కని వసతులు కలవు.

### మొదటి డ్రా త్వరలో తెలుపబడును

### మా గృహకల్ప స్కీము వివరములు

1. మా స్కీములో 253 యిండ్ల ప్లాట్లకు 253 మంది మెంబర్లు కలిగి యుండుటకు చక్కని అవకాశము కలదు.
2. మా స్కీములో సభ్యులుగా చేరుటకు మొదటివాయిదా క్రింద ప్రతి మెంబరు రూ. 300/-లు చెల్లించి ఆటుపిదప మిగతా 50 నెలలు నెలవాయిదా పద్ధతిన సక్రమముగ ప్రతినెల 5 తేది లోగా రూ. 300/-లు చెల్లించి రశీదు పొందవలయును.
3. ప్రతినెల 9వ తేదీన డ్రా జరుపబడును. డ్రాలో గెలుపొందినవారు మిగతా వాయిదాల పైకము కట్టనవసరములేదు. వెంటనే మీ ఖర్చులతోటి మీ ప్లాటును రిజిస్టరు చేయించి యివ్వబడును.
4. మా గృహకల్ప స్కీములో వాయిదాల పద్ధతికానేగాక పూర్తిగా రూ 15 300/- ఒకేదఫా చెల్లించినవారికి వెంటనే మా స్కీములో వున్న 253 ప్లాట్లలో మీరు కోరిన ప్లాటు మీకు/మీరు కోరినవారికి మీ ఖర్చులతోటి రిజిస్టరు చేయించి యివ్వబడును. మిగత నెలసరి వాయిదాలు చెల్లించనవసరములేదు
5. రూ. 15,300/-చెల్లించి ప్లాటు రిజిస్ట్రేషను పొందియున్న వారి నెంబరు ఏ నెలలోనైనా డ్రాలో ప్రైజు వచ్చినయెడల 15000/- (అక్షరములా పదిహేనువేల రూ.) రొఖ్ఖం బహుమతి ఇవ్వబడును.
6. రూ. 15,300/-లు చెల్లించి ప్లాటు పొందినవారికి ఆఖరి వాయిదా వరకు డ్రాలో ప్రైజు రానియెడల రూ. 10000/-లు (అక్షరములా పదివేల రూపాయలు) బహుమతిగా యివ్వబడును.
7. ఏ సభ్యులైనా రూ. 1000/-లు డిపాజిట్ చేసి స్కీము వాయిదాలు చెల్లించువారికి 253 ప్లాట్లలో మీరు కోరిన ప్లాటు రిజర్వు చేసి వుంచుకోవచ్చును.
8. మా స్కీముయొక్క ప్రతి వ్యవహార నిర్ణయము శ్రీ దుర్గా రియల్ ఎస్టేట్ మేనేజిమెంటు వారిదే
9. మా స్కీములో ప్రతి ఐదుమందిలో ఒకరు ప్రైజు పొందే అవకాశము కలదు.

**ముఖ్యగమనిక :-**

మా 253 ప్లాట్లకు ఒక్కొక్క ప్లాటులో వాస్తురీత్యా మా మేనేజిమెంటు వారు ఉచితముగా రెండు కొబ్బెర మొక్కలు సంరక్షించి యివ్వబడును. అవాంతర కారణాలవల్ల ఏ ప్లాటులోనైనా పై కొబ్బెర మొక్కలు లేని యెడల ఆ ప్లాటుకు ఒక్కొక్క మొక్కకు రూ. 300/-లు లెఖన 600/- రూపాయలు యివ్వబడును.

మా ప్లాట్ల ఏరియా మొత్తమునకు కంచెయు, రోడ్లకిరుప్రక్కల మంచి చెట్లను పెంచుటయేగాక కావలాదారునికూడా నియమించడమైనది.

1) మానేగుంటపాడు – అనికేపల్లి 2) ఎల్లాయపాళెం – అనికేపల్లి

3) నవాబుపేట – కనపర్తిపాడు బస్ల సౌకర్యం

మేనేజింగ్ పార్టనర్స్ :

**పసుమర్తి వెంకటశేషయ్య**
శ్రీనివాస ఎంటర్ప్రైజెస్, పొగతోట-నెల్లూరు.

**బి. గంగాధరరెడ్డి**
శ్రీ వెంకటరమణ విలాస్, పొగతోట-నెల్లూరు ఫోన్ : 4960

— భాగస్తులు :—

కలవకూరు రాఘవరెడ్డి
కె. వి. ఆర్. బ్రదర్సు, నెల్లూరు.

కోడూరు వెంకటనరసారెడ్డి
ల్యాండ్ లార్డ్, చెర్లోపాళెం.

బండారు సుబ్రహ్మణ్యం
సోలార్ హార్డ్వేర్స్, శ్రీ ఎంటర్ప్రైజెస్
సంతపేట–నెల్లూరు, ఫోన్ : 4244.

కనగపల్లి సుబ్రహ్మణ్యం
స్వామి స్టేషనరీస్, అండర్సన్ స్ట్రీట్
మద్రాసు–1, ఫోన్ : 37884.

## ప్రశ్నలు-జవాబులు

వకీ"హ  కకిగి

అంతమంది పిచ్చివాళ్లు ఉన్న కాలనీలో హించిపరి మీరా ఐమారి అన్ని వేంపేసుకుంటాను ... అలిపించిపెడరా?

—ఎవరైనా లభిస్తున్నాన్నారే ఎవరి ఐని తరవాత ఎవరికి ఎవరో.

ఎంతోమంది ... లో తెలుగులోకి వచ్చిన అత్య హాస్య ప్రయత్నం మీకు ఎలా అనిపించింది?

—వాడి చెప్పవచ్చింది.

వనజ, లలిత  వెల్లూరు

కె. రాఘవరావు, విజయశాంతిల చిరునామాలు తెలియచేస్తారా?

—రాఘవరావు, ఎరిం డైరెక్టర్, మంగం బాకం, మద్రాసు-34. విజయశాంతి ... 80 చనలక్ష్మికాలని, మద్రాసు-28

కె. విశ్వనాథ్ ఎన్. టి. ఆర్. చిత్రాన్ని ఏమైనా డైరెక్టు చేశారా?

—లేదు.

ఎ బి డి వరసింహరాజా తీస్తున్న "ఇంటర్నేషనల్ ఫూల్స్" చిత్రం ఏమైంది?

—పూర్తయి దర్శాల్లో వుంది.

కృష్ణ, చిరంజీవి ఇద్దరిలో ఎవరి ... చెందరా?

> **ప్రశ్నలు**
>
> ఈ కింది చిరునామాకు పంపండి
>
> Kolanu BramhanandaRao
> 20 Doraiswami Gramani Street,
> Madras-600 0 6

—ఎవరికివారు తమ అభిమానులను వెరు ... పద్దారికి సిద్ధంగాలేరు.

కె. కమలాకరరెడ్డి వాయుపుపాళెం

ప్రతిచిత్రంలో గ్రామమునసబును మరి అధ్వాన్నంగా చిత్రిస్తున్నారు. మునసబు ... తప్పు, నిర్మాత దర్శకులకు వేరే ఎవరూ దొరకరా?

—గ్రామీణవాతావరణంలో చిత్రం తీయా లంటే గ్రామపెద్దలైన మునసబు, కర ణాలే కనిపిస్తారు.

కె రాజశేఖరరెడ్డి  వాకాడు

శ్రీదేవి, జయప్రద తెలుగు చిత్ర రంగాన్ని వదిలి హిందీ చిత్రరంగంలో స్థిరపడ్డారా?

—శ్రీదేవి, జయప్రద హిందీ చిత్ర రంగంలో వెలిగే ఆకాశాలున్నాయి.

ఎ ఏడుకొండలు తమ్మినపట్నం

తెలుగులో ఆస్కార్ అవార్డు పొందిన చిత్రం ఏది?

—ఆకాశదేశచిత్రాల్లోనే లేదు. ఇక తెలుగు చిత్రాలన గతి చెప్పకోవాలా?

పి. జగన్మోహన్  తెల్లాకు

మన ఇన్నాళ్ల నిర్మాతల్లో 'సూపర్ నిర్మాత' ఎవరు?

—మనకున్నవారంతా సూపర్ నిర్మాతలే మనవారు ఎక్కువగా శివేంద్రలోనే చిత్రాలను నిర్మిస్తూంటారు కారణం?

—శివేంద్ర తెలుగువారికి అందుబాటులో వున్న దటులు.

హరిగోపాల్‌నాయుడు  సంగం

జయసుధ చిత్రరంగంలో మంచి వ్యాపార రంగంలోకి ప్రవేశించనున్నదని

—కొనస 11 పేజీలో

# కృష్ణా, చిరంజీవా - ఎందుకీ వాదం?

కొలను బ్రహ్మానందరావు

ఒకనాడు నాగేశ్వరరావు గొప్పా రామారావు గొప్పా అని ప్రేక్షకులు తర్జనభర్జనలు పడేవారు. వాకోవవాదాలు చేసుకునేవారు. అంతేకాదు; కొట్లాటలు కూడా జరిగాయి. ఒకరిపోస్టర్లపై మరొకరు పేడముద్దలు చల్లేవారు. ఇప్పుడా పద్ధతి పరుపిపోయింది. ఆ యిద్దరు హీరోలు 'మేము అన్నదమ్ములం' అని చేతులుకలిపారు అంత్రోళ్యమంపుల్యమూ అది.

ఇప్పుడు మళ్లీ అలాంటి ఆవేశకావేశాలు కృష్ణ-చిరంజీవి అభిమానులమధ్య చెంచేసుకొంటి. కృష్ణ అభిమానులు చిరంజీవిగురించి ఎన్నో ప్రశ్నలు వేస్తున్నారు. చిరంజీవి మార్కెట్ రేటెంత? ఎన్నిచిత్రాల్లో నటించాడు? కృష్ణతో పోటీకి పనికిరాగలడా? అని రకరకాల ప్రశ్నలు కురిపిస్తున్నారు. ఎ.ఎన్.ఆర్. ఎన్. టి. ఆర్. లవలె ఈ యిద్దరు హీరోలుకూడా ఒకటి కావచ్చు. అంతే యిప్పుడా యిద్దరిమధ్యనా మనస్పర్థ లున్నాయని నాలికి ప్రాయంకాదు.

ఈనాడు చిరంజీవి యువకిశోరం డిస్కో కింగ్ అనే బిరుదులు పొందాడు. ఆయన ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందినవాడుకాబట్టి డ్యాన్స్, ఫైటింగ్ నటన మొదలైనవాటిల్లో నిపుణుడు. చిన్నాళ్లకూడా ప్రేక్షకుల్లో ఆతనికున్న ఇమేజ్‌నిబట్టి తగినవేషాలే ఇస్తున్నారు ఆతనిలో క్విక్‌మువ్‌మెంట్స్ వున్నాయి. అందుకే డ్యాన్సర్‌గాకూడా మంచిపేరు తెచ్చుకున్నారు.

అయితే చిరంజీవి యిప్పుడిప్పుడే వృద్ధిలోకి వస్తున్ననటుడు. ఇంకా ఎంతో సాధించవలసివుంది. స్థిరంగా చిలబడి స్వంత నిర్మాణసంస్థ, డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మొదలైన హంగులన్నిటినీ ఏర్పాటుచేసుకోవాలి. అప్పుడే ఈ పరిశ్రమలో పస్థిరమైన స్థానం దొరుకుతుంది.

ఇక కృష్ణవిషయానికొంటారు - నటుడుగా కృష్ణ దానరి క్రమతో స్థిరపడ్డారు. స్వంత నిర్మాణసంస్థ, పంపిణీసంస్థలను నెలకొల్పి సినిమావ్యాపారాన్ని పరిశ్రమగా చేసుకొంటున్నారు. ఈనాడు ఆయనకు లక్షలాది అభిమానులు ఆంధ్రదేశంలో వున్నారు. రామారావులాగా ఆయనా ఒకరోజు ముఖ్యమంత్రి అయినా ఆశ్చర్య పడాల్సిన అవసరంలేదు.


అలాంటి ఇద్దరువ్యక్తులను ప్రేక్షకులు పోటీగా ఊహించుకొని చిలవలు పలవలు అల్లుకోటం అవివేకం!

### మాదాల కొత్తతరహా చిత్రం!

ఇంతవరకూ మాదాల రంగారావు రాజకీయ నినాదాలతోకూడిన చిత్రాలనే నిర్మించారు. వాటిలో ఆయన ఒకకొత్త వరవడికి నాందిపలికారు. ఆ తర్వాత ఎందరో యువదర్శకులు ఆ ఉత్సాహంతో మరొక విధంగా కథనంచేసి చిత్రాలు తీశారు.


మొన్న ఆ పవరి రెండోతేదీన మాదాల పాటరికార్డింగ్‌తో ప్రారంభించిన 'జనం-మనం' చిత్రం ఇదివరకటి చిత్రాలకు భిన్నమైంది. ఇందులో జానపదగేయాలు, కథకూడా యిమిడివుంటుంది. రాశివేసి చలపతిరావు సంగీతసారధ్యంలో ఎస్.పి.

—కొనసా 11 వ పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

ML-2470

